హంతకులను కఠినంగా శిక్షించాలి

కల్వకుర్తి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కల్వకుర్తి, మార్చి 25 : హైదరా బాద్‌లో న్యాయవాది ఇజ్రా యిల్‌ను కత్తితో పొడిచి చంపడం దుర్గార్హమైన చర్య అని, ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు.

కోర్టు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి హంతకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్‌గౌడ్, కృష్ణయ్య, అమరేందర్, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్‌రాజ్, జమీల్ అహ్మద్, నరేందర్‌రెడ్డి, రాంగోపాల్, మల్లేశ్, నాగరాజు, శ్రీకాంత్, శివకుమార్ ప్రశాంత్, ఆంజనేయులు, శ్రీను, సత్యంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎస్‌జీటీ నూతన కార్యవర్గ సభ్యులు

కల్వకుర్తి రూరల్, మార్చి 25 : సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్(ఎస్‌జీటీయూ) సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య, జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వర్ రెడ్డిఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణంలోని పరిణయం ఫంక్షన్ హాల్‌లో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా గోపాల్(అచ్చంపేట), రఘురామారావు(కల్వకుర్తి), ప్రకాశ్(తాడూరు), హరికృష్ణ(లింగాల)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌జీటీల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు రమేశ్, సతీష్, లక్ష్మీ నర్సింహారావు, వెంకట్, లక్ష్మణ్, శివ, శ్రీధర్, ప్రశాంత్, యాదయ్య, భాస్కర్, శంకర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

మల్లన్నను దర్శించుకున్న కర్ణాటక గవర్నర్

శ్రీశైలం, మార్చి 25 : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ దర్శించుకున్నారు. మంగళవారం క్షేత్రానికి చేరుకున్న ఆయనకు ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

కర్ణాటక గవర్నర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఉగాదికి శ్రీశైలం సిద్ధం

వైభవోపేతంగా నిర్వహించే ఉగాది మహోత్సవాలకు శ్రీశైలాన్ని సర్వం సిద్ధం చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 27వ తేదీ నుంచి 31వరకు జరిగే మహోత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుంటారన్నారు. మహోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు, వాహన సేవలు, 29న ప్రభోత్సవం, వీరచార విన్యాసాలు, 30న ఉగాది పర్వదిన ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం, రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఈవో పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Pola Karunakar Reddy S/o Pola Malla Reddy, aged 54 years, Occ: Business,R/o Peddakothapally Village and Mandal, Nagarkurnool Dist., **Applicant /Borrower,** Smt. Pola Anuradha W/o Pola Karunakar Reddy, aged 45 years, Occ: House hold, R/o Peddakothapally Village and Mandal, Nagarkurnool Dist.,, **Co-Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇచ్చి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇచ్చి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్,నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of residential house No.7-128/3/D, an exent 298.67, Sq.Yards, situated within the limits of Peddakothapally Village and Mandal, Nagarkurnool Dist.
Bounded by: East: Open Place of Pola Karunakar Reddy, **West:** Open Place of Pola Karunakar Reddy, **North:** 33ft Road, **South:** PMR Function Hall.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, B.Keshava S/o B. Keshavulu, aged 35 years, Occ: Business, R/o Plot No.5,G/F, Sai Homes, Gurramguda, Thurkayamjal, K.V. Ranga Reddy Dist., **Applicant /Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇచ్చి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇచ్చి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్,నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of residential house Plot No.74, total extent 334 Sq.Yards, in Sy.No. 287/A, 288/A1/A1, 288/AA, 288/E/AA1, 287/AA, 287/A, 288/AA, 289/AA/1 TLP No. 266/ 2020/H, situated within the limits of Kalwakurthy town, Nagarkurnool Dist.
Bounded by: East: Plot No.79, **West:** 40ft Road, **North:**Plot No.75, **South:** PlotNo.73.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **Sri.Kantu Bhoomi Reddy,** R/o. Hyderabad is recently entered in to an agreement of sale with Mamidala Narender Reddy W/o. Late Bhupal Reddy R/o. Mukural, (v) in respect of agricultural land in Sy No. 299/ఆ 2, Admeasuring Ac 2-28 gts and paid sufficient earnest money as advance and intends to complete the transaction by way of Registered Sale Deed. **SCHEDULE OF PROPERTY:** All that land admeasuring acres 2-28 guntas, in Sy.No.299/ఆ 2 (out of Ac 4-28) situated at Mukural village kalwakurthy Mandal, Nagarkurnool Dist. Under SRO kalwakurthy, and bounded by **NORTH:** 30' wide Road leads Gudur to Mukural **SOUTH :** land of Jangaiah **EAST :** land of K. Srisailam **WEST:** remaining land of vendor in 299/ఆ 2.

That if anybody are having any right or interest in the above property, they may contact the undersigned advocate immediately, along with necessary documents etc. otherwise the sale transaction will be completed and further objections will not be entertained.

M/s. P.V.AMARENDER REDDY
Advocates, #7-2-7/166,
Ground Floor, Aishwarya Nilayam,
Durganagar,Road No-8, Bairamalguda,
Kharmanghat, Hyderabad-500079.
Mobile:9848276639
Date: 25.03.2025

అచ్చంపేటలో రాస్తారోకో చేస్తున్న ఆశ వర్కర్లు

వెల్దండ : ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఆశవర్కర్లు

తిమ్మాజిపేటలో నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

అరెస్టులకు అదిరేది లేదు

- సమస్యలపై ప్రశ్నిస్తే జైల్లో పెడుతారా?
- ప్రజాపాలన అంటే మహిళలను అరెస్టు చేయడమేనా?
- కాంగ్రెస్ సర్కారుపై ఆశకార్యకర్తల ఆగ్రహం
- జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకో

కొల్లాపూర్ చౌరస్తాలో నిరసన తెలియజేస్తున్న ఆశవర్కర్లు

బిజినేపల్లిలో నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లు

అచ్చంపేట రూరల్, మార్చి 25 : న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ఆశవర్కర్లపై ప్రభుత్వం దమనకాండ ప్రయోగించడం తగదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. సర్కారు ఆణచివేత చర్యలకు నిరసనగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశవర్కర్లతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండీ సయ్యద్, ఆశవర్కర్ సంఘం అధ్యక్షురాలు రజిత, శివలీల, నిర్మల, బాలామణి, మణెమ్మ, వెంకటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 25 : ప్రభుత్వం అక్రమ అరెస్టులతో అణచివేయాలని చూస్తే బెదిరేది లేదని ఆశవర్కర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న అన్నారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆశవర్కర్ల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మంగళవారం వెల్దండలోని జాతీయ రహదారిపై రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు అంజనేయులు, ఆశవర్కర్లు మంగమ్మ, సుజాత, బాలామణి, యాదమ్మ, వసంత, భారతి, రోజ, లక్ష్మమ్మ, పద్మావతి, రాణిబాయి తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 25 : ఆశవర్కర్లపై పోలీసుల లాఠిచార్జి, దౌర్జాన్యాన్ని నిరసిస్తూ మంగళవారం కొల్లాపుర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆశవర్కర్లు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు ఈశ్వర్ మాట్లాడుతూ ఆశవర్కర్లపై సర్కారు ఉక్కుపాదం మోపడం సిగ్గుచేటన్నారు. అధికారం లేనప్పుడు ఓ మాట మాట్లాడి నేడు ఇచ్చిన మాట నెరవేర్చాలని అడిగితే అరెస్టులు చేస్తారా అంటూ మండిపడ్డారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు శివలీల, ఒకులాదేవి, జ్యోతి, మల్లికాంత, అరుణ, మమత, కనకలత, వరలక్ష్మి, లక్ష్మి, సుజాత, మహలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 25 : ఆశకార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా నేత బాల స్వామి మండిపడ్డారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశకార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సూర్యకళ, జ్యోతి, ప్రియాంక, తిరుపతమ్మతోపాటు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల ర్యాలీ..

బిజినేపల్లి, మార్చి 25 : కనీస వేతనాలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని ఆశవర్కర్లు మంగళవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు శుభాకర్ మాట్లాడుతూ ఆశవర్కర్ల డిమాండ్ల సాధన కోసం నిరసన చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, చెన్నమ్మ, బాలమణి, సుల్తాన, కృష్ణమ్మ, జయమ్మ తదితరులు ఉన్నారు.

వంగూరులో నిరసన చేస్తున్న కార్యకర్తలు

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మార్చి 25 : మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు మంగళవారం ఆందోళన చేపట్టారు. అరెస్టులను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, ఆశకార్యకర్తల సంఘం నేతలు గౌసియా బేగం, అనిత, ఫాతిమ, ఉష తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

అచ్చంపేట టౌన్, మార్చి 25 : నియోజకవర్గంలోని బల్మూర్ మండలం గోదల్ ఉన్నత పాఠశాలలో ఉగాదిని స్వాగతిస్తూ మంగళవారం కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య హాజరై మాట్లాడుతూ చిన్నారుల హృదయాల్లో సాహితీ బీజాలు నాటి విలువలను అందించాలని కోరారు.

కార్గో ద్వారా సీతారాముల తలంబ్రాలు

కల్వకుర్తి రూరల్, మార్చి 25 : శ్రీరామనవమి పురస్కరించుకొని కల్వకుర్తి టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్(కార్గో) ద్వారా భద్రాచలం సీతారాముల తలంబ్రాలను భక్తులకు అందించనున్నట్లు కల్వకుర్తి డీఎం సుభాషిణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలోని కార్గో కేంద్రంలో రూ.151 చెల్లించిన వారికి శ్రీరాముల కల్యాణ తలంబ్రాలు హోం డెలివరీ చేయనున్నారని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు కార్గో కేంద్రంలో డబ్బులు చెల్లించి స్వామి వారి కల్యాణ తలంబ్రాలు పొందాలని కోరారు.

అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

పెద్దకొత్తపల్లి, మార్చి 25 : మీసేవా కేంద్రాల్లో రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే యువకుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల కంటే ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ జేకే మోహన్ హెచ్చరించారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో మీ సేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం రాజీవ్ వికాసం పథకంలోని సమస్యలపై తాసీల్దార్‌కు బీసీ సంఘం నాయకుడు పరుశురాముడు వినతిపత్రం అందజేశారు. రేషన్‌కార్డుల కోసం చాలా మంది పేర్లను తొలగించుకున్నారని, కొత్తకార్డులు ఇవ్వకుండా లబ్ధిదారులను ఎలా గుర్తిస్తారన్నారు.

రేషన్‌కార్డులు ఇవ్వాలి

కొల్లాపూర్ రూరల్, మార్చి 25 : కాంగ్రెస్ సర్కారు రేషన్‌కార్డులు మంజూరు చేసి పథకాలను అమలు చేయాలని బీజేపీ నాయకులు మంగళవారం ఆర్డీవో బన్సిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. 15 నెలలు కాపస్తున్నా ఇంత వరకు ఏ ఒక్క పథకం సమర్థంగా అమలు చేసింది లేదన్నారు. ఇంత తక్కువ సమయంలో ప్రజల వ్యతిరేకత మూటగట్టుకోవడం కాంగ్రెస్‌కే దక్కిందన్నారు.

ధ్రువపత్రాలను వెంటనే జారీ చేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 25 : కుల, ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే జారీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మధు అన్నారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోడానికి కుల, ఆదాయ ధ్రువపత్రాలు జతపర్చాలని ఆదేశాలు ఇచ్చినా ఆర్ఐ అందుబాటులో లేకపోవడం వల్ల ఆలస్యమవుతున్నదన్నారు.

వ్యక్తి అదృశ్యం

కల్వకుర్తి రూరల్, మార్చి 25 : పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన రుక్నుద్దీన్ అదృశ్యమైనట్లు కల్వకుర్తి ఎస్సై మాధవ తెలిపారు. గాంధీనగర్ కాలనీకి చెందిన జహంగీర్ కుమారుడు రుక్నుద్దీన్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తుండేవాడని, అప్పుల బాధ తట్టుకోలేక డిసెంబర్‌లో ఇంట్లో నుంచి చెప్పకుండా వెళ్లి పోయాడన్నారు. ఎక్కడ వెతికినా కనిపించకపోవడంతో మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బీహార్ యువకుడి ఆత్మహత్య

వెల్దండ, మార్చి 25 : కాఫీ కంపెనీలో పనిచేసే బీహార్ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వెల్దండ మండలంలో మంగళవారం చోటుచేసుకున్నది. మండలంలోని రాచూర్ శివారులో ఉన్న వింటేజ్ కాఫీ కంపెనీలో పనిచేసేందుకు 20రోజుల కిందట బీహార్‌కు చెందిన మోహిత్(20) వచ్చాడు. కంపెనీ సమీపంలో ఓ షెడ్డులో ఉంటూ ప్రతిరోజూ రాత్రి డ్యూటీలో పని చేసేందుకు వెళ్లే మోహిత్ సోమవారం రాత్రి డ్యూటీకి వెళ్లకుండా షెడ్డులోని పైకప్పు పైపుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ విష్ణువర్ధన్ డ్డే ఘటనా స్థలానికి చేసుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమాజ సేవను అలవర్చుకోవాలి

- డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 25 : ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా విద్యార్థుల సమాజ సేవ అభినందనీయమని డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని చందుబట్లలో జాతీయ సేవా పథకం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ 7రోజులపాటు విద్యార్థులు గ్రామంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ వనిత, డీపీవో రేణయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి అన్వేశ్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

గ్రామ పంచాయతీ కార్మికుల అరెస్టు

కోడేరు పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన కార్మికులు

కోడేరు, మార్చి 25 : ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమం తలపెట్టారు. దీంతో కోడేరులో మంగళవారం పోలీసులు హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకొని అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 25 : ఆకతాయిలపై అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. తెలకపల్లి కేజీబీవీ పాఠశాలలో మంగళవారం షీ టీం సేవలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

చారకొండ, మార్చి 25 : మండలంలోని చారకొండ, సిరుసనగండ్ల, కమాల్ పుల్ గ్రామాలకు చెందిన 9మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం మాజీ జెడ్పీటీసీ వెంకటిగౌడ్, బాల్‌రాంగౌడ్, జైపాల్ అందజేశారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

తిమ్మాజిపేట, మార్చి 25 : మండలంలోని అప్పాజిపల్లిలో వరిపంటలను కేవీకే పాలెం శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వరిలో కాండం తొలిచే పురుగు, రెక్కల పురుగు ఉధృతంగా ఉన్నాయని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వంగూరు, మార్చి 25 : డిండిచింతపల్లి సమీపంలోని దుందుభీ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

ఉపాధ్యాయులైన విద్యార్థినులతో టీచర్లు

లింగాల, మార్చి 25 : చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఆర్‌సీవో కల్యాణి అన్నారు. మంగళవారం స్థానిక మినీ గురుకుల బాలికల పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీవో కల్యాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారన్నారు. చదువుకు పేదరికం అడ్డుకారాదని, పట్టుదలతో చదవాలని సూచించారు. అనంతరం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎంగా భార్గవితోపాటు 21మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గోవర్ధన్, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, నీలావతి, రాధ, దేవి, బాలామణి, వరలక్ష్మి, శ్యామల, సునీత పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధికి చేయూనందిస్తాం

ఊర్కొండ : చెక్కును అందిస్తున్న అధికారులు

అచ్చంపేట రూరల్, మార్చి 25 : గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళలను గుర్తించి ఆర్థికంగా జీవనోపాధి పొందేందుకు చేయుతను అందిస్తామని ఎస్‌బీఐ ఫౌండేషన్ ప్రతినిధి భానుతేజ తెలిపారు. మంగళవారం మండలంలోని సింగారంలోని బస్టాండ్‌లో మహిళలకు స్వయం ఉపాధిపై అవగాహన కల్పించారు. మండలంలో దత్తత తీసుకున్న15గ్రామాల్లో ఉచితంగా పశు అంబులెన్స్ ఏర్పాటు చేసి డాక్టర్, టెక్నీషన్‌ను నియమించి చందాపూర్ సెంటర్‌గా త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామంలో 30మంది పేద మహిళలకు కోళ్లు, గొర్రెలు, మేకలపెంపకం కోసం లబ్ధిదారులను ఎంపిక చేసి సబ్సిడీపై అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఐసీసీఐ ఫౌండేషన్ ప్రతినిధి లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఊర్కొండ, మార్చి 25 : బ్యాంకుల ద్వారా అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తున్నట్లు యూకో బ్యాంక్ మాదారం శాఖ మేనేజర్ హరి చంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం బ్యాంక్‌లో జీఎం సత్యారిజీవ్ పాండ్యా హాజరై మహిళా సంఘాలకు రూ.కోటీ 60లక్షలకు పైగా రుణాలు అందించామని, క్రాప్‌లోన్లు రూ.4.60లక్షలకు పైగా రుణాలు ఇచ్చినట్లు తెలిపారు.

మినీ స్టేడియంలోని హాల్‌ను పరిశీలిస్తున్న స్కిల్ అకాడమీ ప్రతినిధి బృందం

కొల్లాపూర్‌లో స్కిల్ అకాడమీ సెంటర్

కొల్లాపూర్, మార్చి 25 : కొల్లాపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ అకాడమీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నది. మంగళవారం రాష్ట్ర అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన టాస్క్ రీజనల్ సెంటర్ హెడ్ నవీన్ రెడ్డి, రిలేషన్‌షిప్ మేనేజర్ ఎండీ సిరాజ్, టాస్క్ ప్రతినిధి భాస్కర్ పట్టణంలోని మినీ స్టేడియంలోని హాల్, పీజీ సెంటర్‌లోని హాళ్లను పరిశీలించారు. వీరి వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి బృందం, మంత్రి ఓఎస్డీలు కృష్ణయ్య, నాగరాజు, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మార్క్ పోలోనియస్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మతేజ ఉన్నారు.

దివ్యాంగులకు పరికరాల పంపిణీ

అచ్చంపేట టౌన్, మార్చి 25 : స్థానిక ఎమ్మార్సీ భవనంలోని భవిత కేంద్రంలో దివ్యాంగులకు పరికరాలను ఎంఈవో జీవన్‌కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మికో సంస్థ, సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలో 18 సంవత్సరాల్లోపు దివ్యాంగ చిన్నారులకు పరికరాలను అందించారని తెలిపారు.

లబ్ధిదారులకు చెక్కులు..

అచ్చంపేట టౌన్, మార్చి 25 : నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్డీవో మాధవి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు చెక్కులు అందజేశారు.

సుప్రీత్‌కు సన్మానం

ఉప్పునుంతల, మార్చి 25 : మండల కేంద్రంలోని మధు, కల్పన కుమారుడు సుప్రీత్ 7వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల సోలార్ ద్వారా ప్రయాణించే సైకిల్‌ను రూపొందించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ప్రహరీ కూలి వ్యక్తి మృతి

కోడేరు, మార్చి 25 : కోడేరుకు చెందిన దుసున మోహిబాలయ్య పాత ఇంటిని కూల్చి కొత్త ఇళ్లు నిర్మాణం చేసుకునేందుకు మంగళవారం తొలగిస్తున్నాడు. ప్రహరీ రాళ్లు ఒక్కసారిగా కూలి మీదపడటంతో బాలయ్య అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

చారకొండ, మార్చి 25 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి మర్రిపల్లి వద్ద లారీ అదుపుతప్పి బోల్తాపడిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. దేవర కొండ నుంచి కల్వకుర్తికి ప్లాస్టిక్ సీడ్స్‌తో వెళ్తున్న లారీ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన బైపాస్ వద్